# నినాదం

సోమవారం 29 సెప్టెంబర్ 2025

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## దుర్గామాత ఆలయంలో మహా చండీ హెూమం



**ధర్మారం సెప్టెంబర్ 28 (నినాదం)** మండలంలోని ఎర్రగుంటపల్లి దుర్గామాత ఆలయంలో ఈరోజు అమ్మవారు మహాకాత్యాయని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ఆలయంలో బ్రహ్మశ్రీ అభిరామ్ ఆచార్య నేతృత్వంలో మహా వైభోగంగా మహా చండీ హెూమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మా దేవి ఆ దేవి కరుణ కటాక్షాలు పొందారు.

**దుర్గామాత ఆలయంలో మంత్రి కుమారుడు**

దుర్గ మాత ఆలయంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుమారుడు హరి ఈశ్వర్ దర్శించుకున్నారు ఆయనకు ఆలయ పురోహితులు శాలువాతో సన్మానించారు అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను అందించాడు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నరసింహులు , ఘోరం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటాం

### -మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్

### -పలు గ్రామలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గోదావరిఖని సెప్టెంబర్ 28 (నినాదం):** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ఆదివారం అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామాన్ని సందర్శిం చారు. గ్రామంలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేద ఆర్థికంగా వెనుకబడిన కుటుం బాలకు ప్రభుత్వం తరపున అందించే సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలబడటం రాజ్ ఠాకూర్ ప్రధాన ధ్యేయం అని ,ఎవరూ వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడకూడదు. మన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తాము అని పేర్కొన్నారు.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులు ఎమ్మెల్యే పట్ల, ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి అంతర్గాం మండల కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై మనాలి ఠాకూర్ ని సన్మానించి అభినందనలు తెలియజేశారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను వివరంగా మనాలి ఠాకూర్ కి తెలియజేయగా, వాటిని తక్షణమే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## అమ్మ దయ ఉంటే చాలు... అన్నీ ఉన్నట్టే

### -కొదురుపాక మాజీ సర్పంచ్ దేవరనేని సాగర్ రావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 28(నినాదం):** ప్రజలపై అమ్మవారి దయ ఉంటే చాలు, వారు సు ఖ సంతోషాలతో ఉంటారని కొదురుపాక మాజీ స ర్పంచ్ దేవరనేని సాగర్ రావు అన్నారు.ఆదివా రం సుల్తానాబాద్ మండలంలోని కొదురు పాక గ్రా మంలో శ్రీ దురామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా మాజీ సర్పంచ్ దేవరనేని సాగర్ రా వు దుర్గామాత ఆధ్వర్యంలో కరెంట్ లైన్ మెన్ ఆషాడపు శ్రీనివాస్ కి శాలువాతో సన్మానం చే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషా లతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరారు. అనంతరం రామగిరి మారుతి అమ్మవారిని దర్శిం చుకొని, ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు తోడేటి బాలాజీ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ , దుర్గా మాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆది తనయుని వినూత్న ఆలోచన

### - శాలువాను గౌన్లుగా మలిచి నిరుపేద చిన్నారులకు అందజేత



**వేములవాడ, సెప్టెంబర్ 28 (నినాదాం) :** చెట్టు ఒకటి అయితే విత్తు ఒకటి అవుతుందా అన్న చందంగా తండ్రి ప్రజా సేవలో ముందుకు సాగుతూ ఉంటే, తండ్రికి వచ్చిన గౌరవాన్ని మానవత్వంగా మలిచి తానూ కూడా ప్రజా శ్రేయస్సుకై ఆలోచిస్తూ ముందుకు సాగుతున్నాడు కుమారుడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ వినూత్న సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిధ సందర్భాల్లో ఆది శ్రీనివాస్‌కు వచ్చిన శాలువాలను "హానర్ టు హ్యూమానిటీ " పేరుతో చిన్నారుల కోసం గౌన్లుగా కుట్టించారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని పలు కాలనీల్లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని చిన్నారులకు గౌన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానూ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి వచ్చిన శాలువాలను గౌన్లుగా మలిచి పంపిణీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. తమ కుమారుడు ఆది కార్తీక్ ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టామని, వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆది కార్తీక్‌ను అభినందిస్తున్నామని అన్నారు. గౌరవార్థం వచ్చిన శాలువాలను సేవాభావంతో గౌన్లుగా మలిచి పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, వీటిని తయారు చేసే ప్రక్రియలో పలువురికి ఉపాధి లభిస్తోందని, శాలువాలు ఉపయోగంలోకి రావడం పట్ల తృప్తి కలుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా ముందుకు తీసుకెళ్తామని, ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, సాగరం వెంకటస్వామి, నాగం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

**వేములవాడ, సెప్టెంబర్ 28 (నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ సూచనలు, జిల్లాలోని పలు చోట్ల సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించి ప్రజావాణికి రావద్దని సూచించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 28 (నినాదం)**హయత్ నగర్ బి ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన గుజ్జ గ్రామానికి చెందిన, చాపల నరసింహ .కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కుమారుడు నాగదీపక్ పట్టు వస్త్రాలం కరణ మహెూత్సవాలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి పాల్గొ న్నారు. అనంతరం వారు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మేయర్ సునీల్ రావు జన్మదిన వేడుకలు

**-మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 28(నినాదం):** బీజేపీ నాయకులు,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని చైతన్య పురి కాలనీ మహాశక్తి ఆలయ ఆవరణలో కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు మాజీ మేయర్ సునీల్ రావు జన్మదిన సందర్భంగా పార్టీలకు అతీతంగా మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరిస్తూ, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భగత్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం ను సందర్శించి. ప్రత్యేక పూజలు చేసి ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేధ పండితులు సునీల్ రావు కు ఆశీర్వచనం అందించారు. మరో వైపు హెలిప్యాడ్ గ్రౌండ్ లో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంను సందర్శించి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వేద పండితులు ఆశీర్వచనం అందించారు. మరోవైపు నగరం లోని భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించి... అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మరో వైపు క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మరో వైపు తెలంగాణ చౌక్ లో ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి. స్వీట్లు పంపిణీ చేస్తూ,సంరాలు చేశారు. అనంతరం చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ మాత మండపాన్ని సందర్శించారు. మహా చండీ హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం తన చేతుల మీదుగా అన్నదానం చేసి కేక్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జై భూన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి చౌరస్తాలో అన్నదానం చేశారు. ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన దుర్గ మాత మండపం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సంజయ్ నగర్ కాలనీ గణేష్ యూత్ క్లబ్, పెద్దమ్మ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాతా సన్నిధానం లో ప్రత్యేక పూజాలు చేసి ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. మహాదేవ యూత్ ఆధ్వర్యంలో పోలీస్ క్వార్టర్ గోదాం గడ్డ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మ దిన వేడుకల్లో వివిధ యూత్ క్లబ్ సభ్యులు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి




జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం) ప్రస్తుతం డిజిటల్ మీడియా యుగం నడుస్తున్నదని మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా చెందిన గ్రామీణ ప్రాంత విలేకరులు అప్డేట్ కావాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జమ్మికుంట మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ కోరారు..ఆదివారం జమ్మికుంట ఆర్ట్ గ్యాలరీలో సంఘ సమావేశం జరిగింది. సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ డిజిటల్ మీడియా ప్రవాహంలో ప్రధాన స్రవంతి ప్రధాన న్యూస్ ఛానల్ కొట్టుకుపోతున్నాయని ఈ సందర్భంలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్క గ్రామీణ జర్నలిస్టులు పాటుపడాలని ఆయన కోరారు..దీనికోసం ప్రెస్ అకాడమీ సౌజన్యంతో శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఆయన అన్నారు సంఘ సభ్యులు గురుతరమైన బాధ్యతలు కలిగి ఉండాలనీ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని తెలిపారు. అనంతరం డబ్ల్యూజేఐ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి అయిత రాధాకృష్ణ మాట్లాడుతూ..ఇటీవల కుమార్ యాదవ్ పట్ల ప్రజాప్రతినిధి ప్రవర్తించిన విధానాన్ని తీవ్రంగా ఖండించారు.. తాను డబ్ల్యూ జే ఐ నుండి వెళ్ళిపోతున్నట్టుగా వస్తున్న పుకార్లు ఎవరు నమ్మవద్దని ఆయన కోరారు డబ్ల్యూ జే ఐ పటిష్టత కోసం తాను అహర్నిశలు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పబ్బు శ్రీనివాస్ నర్సిని కేదారి రాజు శ్రీనివాస్ రామ్ కుమార్ యాదవ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీ కెప్టెన్ మాజీ ఎమ్మెల్యే



**జమ్మికుంట, సెప్టెంబర్ 28 (నినాదం):** హుజురాబాద్ పట్టణానికి చెందిన వేద పండితులు, ప్రముఖ పురోహితులు అవధానుల దత్తాత్రేయ శర్మ (దత్తయ్య గారు) (95) ఆదివారం ఉదయం మృతి చెందారు. దత్తయ్య గారి పార్థివ దేహాన్ని హుస్నాబాద్ మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీ కాంతారావు దంపతులు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వి సతీష్ కుమార్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. దత్తయ్య గారి మృతి తీరనిలోటని అన్నారు. ఆయన జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి చేశారని ప్రశంసించారు. ఆయన మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. తమ కుటుంబానికి దత్తయ్యతో ఎంతో అనుబంధం ఉందని, తమకు అన్ని విషయాల్లో మార్గ నిర్దేశం చేసేవారని, పెద్దవారిగా ప్రోత్సహించేవారని, ఎంత దిగిన వోదిగి ఉండేవారని, ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించేవారని గుర్తు చేసుకున్నారు.

## ఆరోగ్యకరమైన జీవనశైలితోనే దీర్ఘాయుష్షు




**కరీంనగర్, సెప్టెంబర్ 28(నినాదం):** ఆరోగ్యకరమైన జీవనశైలితోనే గుండె పదిలంగా ఉంటుందని, ఇలా సంతోషంగా ఎక్కువ కాలం జీవించవచ్చని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్‌డేను పురస్కరించుకొని ఆదివారం 2కె వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్‌ను సీపీ గౌస్ ఆలం జండా ఊపి ప్రారంభించగా 1500 మంది పాల్గొన్నారు. మెడికవర్ ఆసుపత్రి నుండి కోర్టు చౌరస్తా మీదుగా ఎస్సారార్ కళాశాల వరకు వాకథాన్ జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... గుండె ఆరోగ్యం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ప్రతి రోజు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం, ఒత్తిడి, ఆలోచనలు లేకుండా సరిపడా నిద్ర, మానసికంగా సంతోషంగా గడపడం వంటివి మనిషిని ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ... చిన్న వయస్సుల్లోనే గుండె జబ్బుల బారిన పడడానికి అనేక కారణాలున్నాయని తెలిపారు. ప్రతి ఐదుగురిలో ఒక్కరు మాత్రమే బీపీ కంట్రోల్‌లో ఉంచుకోవడం, ప్రతి పది మందిలో ఇద్దరు మాత్రమే వ్యాయామం చేయడం, ప్రతి వంద మందిలో ఒక్కరికి మాత్రమే సీపీఆర్‌పై అవగాహన ఉండడం దురదృష్టకరమన్నారు. రక్తపోటు, షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సాదారణ స్థాయిలో ఉంచుకుంటే గుండె జబ్బులు దూరమవు తాయన్నారు. వాకథాన్‌కు జనరల్ ఫిజీషియన్స్, జనరల్ సర్జన్స్, ఆర్థోపెడిక్ సర్జన్స్, గైనకాలజికల్, అనెస్తీషియాలజిస్టు అసోసియేషన్‌లు, మాతాల్యాబ్, పూర్ణిమ ఫెర్టిలిటీ, ఐరిస్, సిస్కో, ఎంజీఆర్ బ్లడ్ బ్యాంక్, లాడిలీషియస్, ఆర్‌జీఏ సంస్థలు సహకారం అందించాయి. వ్యాయామం కోసం ఏర్పాటు చేసిన జుంబా డ్యాన్స్ ఉర్రూతలూగించింది. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనీష్‌పబ్బ, డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ లోకేష్‌బీరకాయల, డాక్టర్ తాహా, డాక్టర్ దిలీప్‌రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రాజీవ్‌రెడ్డి, డాక్టర్ సత్యనా రాయణ, డాక్టర్ పల్లవి, డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హెచ్‌ఆర్ మేనేజర్ ఈశ్వర్, ఆపరేషన్స్ మేనేజర్ సాయిచరణ్, అంబేద్కర్ వాకర్ అసోసియేషన్ బాధ్యులు గుడిపాటి రమణారెడ్డి, రేకెందర్ సంపత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు





**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో కుంకుమ పూజలు హెూమాలు నిర్వహించారు. అన్నపూర్ణ థియేటర్ వెనకాల ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పట్టణంలోని శివాలయం వద్ద శివశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మంటపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

**వేములవాడ, సెప్టెంబర్ 28 (నినాదం) :** వాహనాల నంబరు ప్లేట్ల మార్పుపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్(హెచ్ఎస్ఆర్పీ)లు బిగించేందుకు ఎలాంటి గడువు విధించలేదని స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీలోగా హెచ్ఎస్ఆర్పీ తప్పనిసరిగా ఏర్పాటు చేయా లని లేకుంటే రవాణా, పోలీసు శాఖల ఆధ్వర్యంలో జరిమానాలు విధిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని తెలిపారు. వాహనాలకు నంబరు ప్లేట్ల మార్పు అంశం ఇంకా ప్రభుత్వ పరిశీలనలోనే ఉందని పేర్కొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాలలో సత్తా చాటిన విలాసాగర్ యువకుడు

### -అభినందించిన పలువురు ప్రజాప్రతినిధులు



**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన కుడుతాల శ్రీరామ్ ఆదివారం ప్రకటించిన గ్రూప్ -2 ఫలితాలలో విజయం సాధించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 2లో 203 వ ర్యాంకు సాధించి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో ఎస్సైగా ఎంపికయ్యారు. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన కుడుతాల మల్లయ్య మణెమ్మ దంపతుల కుమారుడు శ్రీరామ్ చిన్నతనం నుండి చదువులో ముందు వరుసలో ఉండేవారని శ్రీరాం బీటెక్ పూర్తి చేసి మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-2 సాధించడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ టిఆర్ఎస్ బీసీ నాయకుడు వజ్జపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

## జడ్పీటీసీ రిజర్వేషన్ పై ముళ్ళపూడికి నిరాశ





**దమ్మపేట, సెప్టెంబర్ 28(నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో ప్రత్యేక భూమిక పోషించి ప్రజా సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు, సేవారత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు బీసీ రిజర్వేషన్ అయితే జడ్పీటీసీ గా బరిలో ఉన్న విషయం విధితమే. అయితే శనివారం ప్రకటించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్ జాబితాలో జడ్పిటిసి ఎస్టీ మహిళా కావడంతో నిరాశే ఎదురైయింది. మండలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మందికి తన సహాయ సహకారాలు అందించించారు. 2014 నుండి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రధాన అనుచరుడుగా ఉంటూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి జారె గెలుపే లక్ష్యంగా పనిచేశారు. అయితే ఎమ్మెల్యే అండదండలు పుస్కాలంగా ఉన్నప్పటికీ ఎస్టీ రిజర్వేషన్ కావడంతో ముళ్ళపూడి అభిమానులు నిరాశ చెందుతున్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బాటలో నడుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పటికి జడ్పీటీసీ దక్కకపోవడంతో ఆయన అభిమానులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నిత్యం కృషి చేసే ముళ్ళపూడి లాంటి నాయకుడు ప్రజా ప్రతినిధిగా ప్రజల మధ్య ఉండాలని మండల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**మహేశ్వరం సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):** చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీ లో దేవీ నవరాత్రుల సందర్భంగా జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ రోజు పూజా కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ మరియు అమల దంపతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించినారు ఈ యొక్క కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ అమలా ముదిరాజ్ పద్మమ్మ మరియు కార్తీక్ ముదిరాజ్ దీపక్ ముదిరాజ్ చైతన్య రెడ్డి సాయి రెడ్డి కిరణ్ యాదవ్ రంజిత్ గుప్తా అర్జున్ భావేష్ కుమార్ గోలు వంశీ మొదలగువారు పాల్గొని పూజలు నిర్వహించారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి

**చంపాపేట్, సెప్టెంబర్ 28 (నినాదం) :** తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియూ హైదరాబాద్ సౌత్ జిల్లా 4 వ మహాసభలు తుపాకీ ఆంజనేయులు, ఎస్. కిషన్ అధ్యక్షతన ఐ ఎస్ సదన్ సంతోష్ నగర్ సిఐటియూ జిల్లా కార్యాలయంలో జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర. కార్యదర్శి రత్నాకరం కోటం రాజు హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం పోరాడి సాధించుకున్న వేల్ఫర్ బోర్డు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేసే వేల్ఫర్ బోర్డు నిధులు నిర్వీర్యం అవుతున్నాయని ఆయన విమర్శలు చేశారు. కార్మికుల కోసం ఖర్చు చేసే వేల్పర్ బోర్డు నిధులు జిఓ 12 తీసుకొచ్చి ప్రైవేటు ఇన్సురెన్స్ కంపెనీలకు కట్టపెట్టుతున్నారని ప్రైవేటు ఇన్సురెన్స్ కంపెనీలకు కార్మికుల సొమ్ము ఇవ్వొద్దని జిఓ 12 ను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు



దాటిన కార్మికులకు 5000/- పెన్షన్ స్కీమ్ మంజూరు చేయాలని ఆయన కోరారు , హైదరాబాద్ నగరం లో అనేక మంది కార్మికులు కిరాయి ఇండ్లలో ఉంటున్నారని కిరాయి ఇండ్లలో ఉంటున్న కార్మికుల కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు సిఐటియూ జిల్లా కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అడ్డాల పై మూత్రశాలలు , నిర్మించాలని , షేడ్స్ ఏర్పాటు చేయాలని మంచి నీటి సౌకర్యం కల్పించాలని , హైదరాబాద్ లో జాతియ పట్టణ ఉపాధి హామీ పథకాని తిసుకొచ్చి కార్మికుల కుపనులు కల్పించాలని , ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలలో సిఐటియూ జిల్లా నాయకులు విఠల్ , నాగేశ్వర్ , ఎల్. కోటయ్య , అబ్దుల్ సత్తార్ , జిల్లా అధ్యక్షురాలు మీనా , ఉపాధ్యక్షులు కె. జంగయ్య , సహాయ కార్యదర్శి కిషన్ , నాయకులు నెమ్మాది గోపాల్ , మేకల రాజు , విష్ణు ,కె.హన్మంతు , సింహాద్రి ఎండి గౌస్ , నరహరి , తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు బీసీ డబ్ల్యూ ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా తుపాకి ఆంజనేయులు. కందుల జంగయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ గా యం డి గౌస్ , కోశాధికారి గా ఈర్ల శ్రీను , ఉపాధ్యక్షులుగా నెమ్మాది గోపాల్ , మేకల రాజు , సహా కార్యదర్శులుగా విష్ణు,బి. యాదమ్మ , యన్.వెంకటేష్ ,మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# దేపావత్ మోత్యా నాయక్ పాత్ర చిరస్మరణీయం

**మహేశ్వరం, సెప్టెంబర్ 28 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి తండాకు చెందిన సీనియర్ నాయకులు దేపావత్ మోత్యా నాయక్ పాత్ర చిరస్మరణీయమని టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. ఆదివారం తండా ఆవరణలో దేపావత్ మోత్యా నాయక్ ప్రథమ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ దేపావత్ కమ్లి, అశ్విని అనిల్, విజయ్ ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... దేపావత్



మోత్యా నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసు కుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డా రన్నారు. నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి అద్దాల రాములు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ భాస్కర్ గిరిజన నాయకుడు ఆర్గనైజేషన్ సెక్రటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్, హీరా సింగ్, మోత్యా నాయక్, కిషన్ శ్రీను, రవి, కృష్ణ, శివ, తులసి రామ్ నాయక్, పత్యా నాయక్, రాజారాం, బన్సీ, సభావాట్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో సేవాదళ్ పాత్ర కీలకం

### జాతీయ పతాకంను ఆవిష్కరణ చేసిన భీమ్ భరత్

**చేవెళ్ళ సెప్టెంబర్ 28(నినాదం):** అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ పాత్ర కీలకమని ఈ విభాగనికి ప్రత్యేకమైన చరిత్ర ఉందని,చేవెళ్ళ నియోజకవర్గ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు.అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమాన్ని ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహిస్తున్న నేపథ్యంలో జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమాన్ని సేవాదళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమాకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం చేవెళ్ల నియోజక వర్గం లోని శంకర్ పల్లీ పట్టణం చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ పాల్గొని జాతీయ పతాకాన్నీ ఎగురవేశారు. ఇన్ని పద్యముల వారు మాట్లాడుతూ సేవాదళ్ విభాగం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో



చురుకుగా పని చేస్తూ, కాంగ్రెస్ అభివృద్ధికి సేవలను కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,శంకర్ , శ్రీనాథ్ గౌడ్ , మైసయ్య ఇంద్ర రెడ్డి ప్రశాంత్ రెడ్డి రమేష్ నాయక్ ఈశ్వర్ నాయక్ , నవాబ్ పేట్ మండల అధ్యక్షులు వెంకటయ్య వెంకట్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి , పోలీస్ మధుసూదన్ రెడ్డి జాతీయ నాయ కులు షేర్ అనంత రెడ్డి షాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, సంతోష్ రెడ్డిముక్కు రవి నరసింహ తదితరులుతొంట రాంచందర్ చేవెళ్ల అధ్యక్షులు, పెంటయ్య వైస్ ప్రెసిడెంట్ , నాజిరోదిన్ శెంకర్ పల్లి మండల అధ్యక్షులు, యాదవ్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్, చేవెళ్ల అంజి బాబు జెనరల్ సెక్రటరీ షాబాద్ జంగయ్య వైస్ ప్రెసిడెంట్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### శరన్నవరాత్రి వేడుకల్లో ఏడవ రోజు కౌశికి దేవి

## అమ్మవారు ప్రజలను అనుగ్రహిస్తుంది

కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (నినాదం) :** విజయదశమి దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఏడవ రోజు కౌశికి దేవి అమ్మవారి రూపములో దేవతరూపములో అమ్మవారు ప్రజలకు దర్శనమిచ్చి ఆదుకుంటుందని కొలను శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం కౌశికి దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే ఆరోగ్యము గురించి రోగ రుగ్మతలు తగ్గిపోయి ఈతి బాధలు, నివారణ, అంకుటిత ప్రజ్ఞ కలిగి నవగ్రహ దోషములు తొలగునని ఆయన పేర్కొన్నారు. కోరిన కోరికలు తీర్చి అన్నిటా జయమును కలగజేయును కోర్టు, నవగ్రహ దోషం తొలగించుటకు నిజాంపేటలో వెలసిన పురాతనమైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయములో నిర్వహించిన శ్రీ కౌశికి దేవి పాశుపతం హెూమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి ఆయన ధర్మపత్ని పద్మ పాల్గొన్నారు. ప్రజలుకు మంచి ఆరోగ్యం రోగ నిరోధక శక్తి నవగ్రహ దోషాలు తొలగిపోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కొలన్ భద్ర రెడ్డి గారు,బొర్రా అశోక్, కడియాల ఇందిరా, జగన్ యాదవ్,ఏనుగుల మధుసూదన్ రెడ్డి, కొలన్ లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మరియు నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో మండపాలు సందర్శించిన భరత్ సింహారెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భగత్ సింగ్ నగర్,రాజీవ్ గాంధీ నగర్(సూరారం),శ్రీనివాస్ నగర్ ఫేస్-2, ఫేస్-3,రాఘవేంద్ర కాలనీ,అంబేద్కర్ నగర్,డీ నగర్, గణేష్ నగర్ లలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రుల అమ్మవారి మండపాలలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అమ్మవారి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు చల్లని చూపుతూ ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో జీవించేలా చూడాలని వేడుకున్నట్లు ప్రకటనలో వివరించారు.



## సేవపక్షంలో భాగంగా సెప్టెంబర్ 30న ప్రధాని జీవిత చరిత్రపై ప్రత్యేక ప్రదర్శన

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కొత్తగూడలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవపక్షంలో భాగంగా సెప్టెంబర్ 30వ తారీఖున సాయంత్రం 5 గంటలకు నరేంద్ర మోడీ జీవిత చరిత్రపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించనున్నారు. ఆదివారం సెంట్రల్ మినిస్టర్ కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ జి.ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్, సీనియర్ నాయకులతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానంలో ఎవరికి తెలియని స్ఫూర్తిని కలిగించే



విషయాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. మేరా దేశ్ పెహల్ మనోజ్ ముంతాషీర్ చే సమర్పితమైన ఓ వైభవోపేత ప్రదర్శన ఉంటుందన్నారు. మంగళవారం సాయంత్రం పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# బీసీ రిజర్వేషన్‌తో కాంగ్రెస్‌లో జోష్

### స్థానిక ఎన్నికల్లో ఎవరిది పై చేయి

### నిర్మల్లో నువ్వా నేనా!



**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 ( నినాదం) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రకటించడంతో, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో కాంగ్రెస్ పార్టీలో మరింత ఉత్సాహం పెరిగిందని చెప్పాలి. ముఖ్యంగా నిర్మల్ నియోజకవర్గంలో బీసీ రిజర్వేషన్ల ప్రభావం, పార్టీల మధ్య నువ్వా నేనా అనే విధంగా పోటీని తారస్థాయికి తీసుకెళ్తోంది.

**కాంగ్రెస్ 'సంక్షేమ శంఖారావం'..** నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రజలలో బలంగా నాటుకుంటోంది. ముఖ్యంగా, ఇందిరమ్మ ఇళ్లు పథకంపై ప్రజలు సానుకూలంగా ఉన్నారు. మొదటి దశలో సగం మందికి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, రెండో దశ ఇళ్లను మంజూరు చేయడం వంటి చర్యలతో లబ్ధిదా రులు కాంగ్రెస్ పట్ల మొగ్గు చూపుతున్నారు. లబ్ధిదారులకు ప్రోగ్రెస్ కార్డులు అందకపోయినా, ఈ పథకంపై ఉన్న విశ్వాసంతో వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తు న్నారు. డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు వంటి నాయకులు ఎప్పటికప్పుడు కార్యకర్తలతో సమీక్షిస్తూ, పార్టీ కార్యకర్తలతో పాటు నిజమైన ప్రజల అవసరాలను గుర్తించి, ఇళ్లు మంజూరు చేయడంలో చొరవ చూపడం కాంగ్రెస్‌కు కలిసి వచ్చింది. అలాగే, భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలు కూడా పార్టీకి అదనపు బలంగా మారాయి. అధికారులు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చొరవ చూపడం, దానికి తోడు కార్యకర్తలు పథకాలపై ప్రజలకు వివరించి ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయడంతో కాంగ్రెస్ బలంగా తయారైంది.

**బీజేపీకి మైనస్ అవుతున్న స్థానిక అంశాలు**

నిర్మల్ నియోజకవర్గంలో స్థానికంగా బీజేపీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, ఆయన తీరు కొంత విమర్శలకు తావిస్తోంది. ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలోనే గ్రామాల్లో పర్యటించడం, ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగానే నియోజకవర్గంలో మకాం వేయడం వంటివి రాజకీయంగా అలవాటైనప్పటికీ, నిరంతరం ప్రజలకు అందుబాటులో లేకపోవడంపై విమర్శలు ఉన్నాయి. జిల్లాలో బీజేపీకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, ప్రజలకు సరైన రీతిలో దగ్గర కాలేకపోవడం ఆ పార్టీకి కొంత మైనస్ అని చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పీ చైర్మన్ పీఠం బీసీ రిజర్వేషన్ కిందకు రావడంతో, దానిని ఎలాగైనా గెలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళిక వేసింది. నియోజకవర్గ ఇన్‌చార్జిలు శ్రీహరి రావుతో పాటు నారాయణరావు పటేల్ వంటివారు బలంగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళు న్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ దిశానిర్దేశం చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు దిశగా ప్రయాణిం చాలని, మూడు నియోజకవర్గాలలో విజయం సాధించి జడ్పీ చైర్మన్‌తో పాటు ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలను మొత్తం కైవసం చేసుకునే విధంగా పక్కా వ్యూహంతో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. ప్రస్తుతానికి ఖానాపూర్, నిర్మల్, ముధోల్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ బలంగా నాటుకుందని చెప్పాలి.

**మాజీ మంత్రి, ఎమ్మెల్యేల వైఖరిపై సందిగ్ధత**

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత పార్టీలో చేరిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్), మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి (ముధోల్)లు ప్రస్తుతం పార్టీపై అసంతృప్తితో ఉన్నారని సమాచారం. ఈ అసంతృప్తిపై మీడియాలో కూడా విమర్శలు వ్యక్తం అయ్యాయి. మాజీ మంత్రి శిష్యుడైన కోనేరు కోనప్ప మళ్లీ తిరిగి టీఆర్ఎస్‌లో (బీఆర్ఎస్‌లో) చేరడంతో, మరో ఇద్దరు నేతలు కూడా ఆయనను అనుసరిస్తారనే ప్రచారం మీడియాలో రావడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి వైఖరి ఏమై ఉంటుందనే దానిపై నియోజకవర్గాలలో చర్చ మొదలైంది. వారు కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తారా లేక తటస్థంగా ఉంటారా అనేది ఇప్పుడు స్థానిక ఎన్నికలలో కీలకంగా మారనుంది. ఈ సందిగ్ధతను కాంగ్రెస్ అధిష్టానం ఎంత త్వరగా పరిష్కరిస్తే, స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి అంత ప్రయోజనం చేకూరుతుంది.

### మహా చండి దేవి అవతారంలో

# కనకదుర్గమ్మ అమ్మ వారు



**పాలేరు సెప్టెంబర్28( నినాదం) :** నేలకొండపల్లి:శరన్నవరాత్రి మహెూత్సవాలలో ఏడో రోజు కనకదుర్గమ్మ శ్రీ మహాచండీ దేవిగా దర్శనమిచ్చారు.మండల పరిధిలోని రాయిగూడెం గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఆదివారం మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రచూరి ప్రసాద్,మంజుల అద్వర్యలో మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు.ప్రసాద్ దంపతులు మాట్లాడుతూ. మహాచండీ అనుగ్రహం వల్ల విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారటం,ఏ కోరికలతో ప్రార్థిస్తామో అవన్నీ సత్వరమే లభిస్తాయని భక్తజనుల నమ్మకం.ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయగా వందల సంఖ్యలో మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామంలోని ప్రజలు తరలి వచ్చారు.అందరూ సుఖసంతోషాలతో ఉండాలని,పాడిపంటలతో సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమ కమిటీ సభ్యులు,తీగ శ్రీను, పోతన బోయిన శివ,లక్క నాగరాజు,లక్క హరీష్,తీగ విష్ణు,తీగ సాయిగోపి,తీగ నాగ బ్రహ్మం,తోట రాంబ్రహ్మం,తీగ సాయి. లక్క రాముడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ దేవి నవరాత్రుల ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదానం



**పాలేరు,సెప్టెంబర్28 ( నినాదం) :** కూసుమంచి మండలం గ్రామం గిరక భాయ బజార్ సెంటర్లో లో శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవ గౌడ్ కమిటి ఆధ్వర్యంలో 3వ వార్షికోత్సవ భాగంగా ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం వద్దముఖ్య అతిథులుగాకూసుమంచి మండలం ఎంపీడీవో రామచంద్రరావు , కూసుమంచి ఎస్ఐ11 దివ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎంపీడీవో రామ చంద్రరావు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వ ర్యాలతో అందరూ బాగుండాలని అమ్మవారికి కోరారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత అర్వ పల్లి నాగేందర్ ప్రసాదు నాగమణి,చెన్న వెంకటరమణ, మంద నాగులు విజయమ్మ మంద రాంబాబు మంద నాగేశ్వరరావు మంద చంద్రశేఖర్ నవ్య మంద ప్రసాదు సాయి ఉదయ్ గని నరేష్ మల్లేష్ ఉపేందర్ పెద్ద వెంకన్న,చిన్న వెంకన్న తాళ్ల పెల్లి ఉపేందర్ మధు మోహన్ రావు జానకి రామ్ సుమన్ బాను అర్వపల్లి మధు బెల్లంకొండ నాగన్న, భారీ వీరభద్రం గుండా ఉపేందర్ రెడ్డి బిజెపి నాయకుడు, అర్వపల్లి ఉపేందర్ గౌడ్ బీఆర్ఎస్ నాయకుడు, పొలంపల్లి నాగేశ్వరరావు రనిల్ గౌడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి కుల సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి



**అల్వాల్, సెప్టెంబర్ 28 (నినాదం) :** అల్వాల్ సర్కిల్‌లోని తోట పెంటా రెడ్డి గార్డెన్‌లో పార్టీలకతీతంగా నిర్వహించిన రెడ్డి కుల సంఘం మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మచ్చ బొల్లారంలో రెడ్డి కుల సంఘ భవన నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించారు. రెడ్డి సామాజిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలనే సంకల్పంతో సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటూ భవిష్యత్ లో మరింత అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రెడ్డి భవనం పేద ప్రజలకు ఎల్లవేళల ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు కుల సంఘ ఐక్యతను ప్రతిబింబించే ఈ సమావేశం భవిష్యత్‌లో సామాజిక శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందన్నఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కుల సభ్యులు గుమ్మడి ఆనంద్ రెడ్డి, కౌకుంట్ల శ్రీధర్ రెడ్డి,తోట దేస్వంత్ రెడ్డి,తోట రాజేందర్ రెడ్డి,సాదా ఇంద్రసేనారెడ్డి, సామల సత్తిరెడ్డి, బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, మేట్టు రాజశేఖర్ రెడ్డి, కౌకుంట్ల వెంకట్ రెడ్డి,తోట నరేందర్ రెడ్డి, ముత్యం రెడ్డి , భూపాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయక్ నగర్ డివిజన్ సాయి నగర్ లో మహిళలు దేవి విగ్రహం ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. ప్రజలంత సుఖ శాంతులతో కలసి మెలసి వుండాలని కోరుకున్నట్టు ఆమె పేర్కొన్నారు.

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్28,(నినాదం)**

